## <u>పత్రికా ప్రకటన</u>

తేది.11.02.2018.

# క్యాష్ బ్యాగ్ దొంగిలించిన నిందితుని అరెస్ట్

*అతని వద్ద రూ. 2,83,593/- నగదు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.11.02.18న కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి, సీతమ్మవారి పాదాల వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని గమనించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు నగదు కలిగిన క్యాష్ బ్యాగ్ దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతనిని అరెస్ట్ చేసి, రూ.2,83,593/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో... విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన నాగోతి సాయి నాగ పవన్‌కుమార (20) వడ్రంగి పనిచేస్తాడు చెడువ్యసనాలకు అలవాటుపడి తను సంపాదించిన సంపాదన తన వ్యసనాలకు సరిపోలక తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో ఏదైన దొంగతనం చేయాలని నిర్ణయించుకుని ది.09.02.2018వతేది ఉదయం 10.30 గంటల సమయంలో ఒక వ్యక్తి సితారసెంర్ వైపు నుండి స్వరంగం వైపు బైకు ట్యాంక్‌పై క్యాష్‌బ్యాగ్‌ను పెట్టుకుని వస్తున్న వ్యక్తిని ముందుగా గమనించి అతను వెళ్ళుతున్న మార్గాన్ని గమనిస్తూ బైకు అతను స్వరంగం వద్ద టర్నింగ్ తిరుగుతూ బైకును నిదానంగా వెళ్ళుతుండగా, నిందుతుడు ఆ బైకుపై వస్తున వ్యక్తికి ఎదురుగా వెళ్ళి ఆ బైకు అతని ట్యాక్‌పైన ఉన్నటువంటి నగదు కలిగిన క్యాష్ బ్యాగ్‌ను లాక్కుని అక్కడ నుండి పారిపోయాడు.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారికి వచ్చిన సమాచారంమేరకు ది.11.02.18న కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి, సీతమ్మవారి పాదాల వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసి, అతని వద్దనుండి రూ.2,83,593/- నగదు కలిగిన క్యాష్ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--